క్లుప్తంగా

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సిరికొండ: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. మండల కేంద్రంతో పాటు మైలారం గ్రామంలో శుక్రవారం 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ రాజారెడ్డి, ఏపీఎం సత్యానంద్, బీవోబీ అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని పాల్గొన్నారు.

కనీస పెన్షన్ అందించాలి



నిజామాబాద్ సిటీ: తమకు కనీస పెన్షన్, డీఏ, మెడికల్ సౌకర్యం కల్పించాలని పెన్షనర్లు డిమాండ్ చేశారు. పెన్షనర్ల తరఫున ఢిల్లీలో అశోక్ రావత్ చేస్తున్న ధర్నాకు సంఘీభావంగా వారు శుక్రవారం నిజామాబాద్‌లో పీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ గణేష్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. పెన్షనర్లు మాట్లాడుతూ.. మినిమం పెన్షన్ రూ.7500, డీఏ, మెడికల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆనంద్, రాపల్లి సత్యనారాయణ, డిఎస్‌డి రాజు, పోశెట్టి, శంకర్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



ఖలీల్‌వాడి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరకంగా ధృడత్వం ఏర్పడుతుందని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. నగరంలోని ఎన్‌ఆర్ భవన్‌లో శుక్రవారం పీడీఎస్‌యూ, పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు క్రీడాపోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సాయిబాబా, కర్క గణేష్,అషుర్, గౌరీ, జమున, బాలమణి, కృష్ణవేణి, నవ్య, సంధ్య, స్వరూప, పావని, లత, వరలక్ష్మి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్‌సిటీ: నగరంలో శుక్రవారం జిల్లా బత్రాజ్ సంఘం క్యాలెండర్‌ను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణరాజు, ప్రధాన కార్యదర్శి రామరాజు, పట్టణ అధ్యక్షుడు మాణిక్‌రాజ్, ప్రధాన కార్యదర్శి బాపురాజు, నర్సింహరాజు, గోవర్ధన్ రాజు, శంకర్‌రాజు, దేవరాజు, మారుతిరాజు, మనోజ్‌రాజు, సాయితేజరాజు పాల్గొన్నారు.

జీటీఏ ఆధ్వర్యంలో..



సుభాష్‌నగర్: నగరంలో శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) క్యాలెండర్, డైరీని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం అర్బన్‌లోని ప్రభుత్వ బడుల్లో నెలకొన్న సమస్యలపై సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సాయిరెడ్డి, గంగాధర్, గంగయ్య, నారాయణ గౌడ్, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి–గౌరారం గ్రామాల మధ్యగల పంట పొలాల్లో 11కేవీ విద్యుత్ స్తంభం పక్కకు వాలిపోయి, ప్రమాదకరంగా మారింది. స్తంభం కింద పడిపోతే మోటార్లు, స్టాటర్లు కాలిపోవడమే కాకుండా, మనుషులకు, పశువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి స్తంభాన్ని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ఘనంగా వివేకానంద జయంతి



నగరంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: స్వామి వివేకానంద నేటి యువతకు స్ఫూర్తిని అని, ఆయన అడుగుజాడల్లో నడవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని విద్యార్థి, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని నాగారం, గాజుల్‌పేట్‌లోని వివేకానంద విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విశ్వంలోని ప్రతి దేశం, ప్రతి వ్యక్తి స్వామి వివేకానందుడిని ఎంతగానో గౌరవిస్తారని తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. యువతకు ప్రేరణనిచ్చే వివేకానందుడి సూక్తులు ప్రతిఒక్కరూ చదవాలని పిలుపునిచ్చారు.

నగరంలో భారతీయ సంస్కృతీ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిరాజ్ కళాశాల నుంచి నాందేవ్‌వాడలోని శివాజీ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. ఈసందర్భంగా యువత యాంటీ డ్రగ్ ఫ్లకార్డులను ప్రదర్శించారు. ఇందల్వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మోపాల్ మండలంలోని మంచిప్పలోగల జ్ఞానోదయ హైస్కూల్‌లో విద్యార్థులు దేశభక్తి గేయాలు, నృత్యాలు, వివేకానంద వేషధారణతో అలరించారు. అలాగే ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో వివేకానంద విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. వివేకానంద సూక్తులు, బోధనలను ప్రతి ఒక్కరూ చదవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో శ్రీలక్ష్మీ చేయూత సేవా సమితి ఆధ్వర్యంలో..



ఏబీవీపీ ఆధ్వర్యంలో..



సిరికొండ మండలం చీమన్‌పల్లి గ్రామంలో..



పడకల్ ఉన్నత పాఠశాలలో..



ధర్పల్లిలో చాణక్య టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో..



ఎల్లారెడ్డిపల్లె గ్రామంలో..



నగరంలో 2కే రన్‌లో పాల్గొన్న యువకులు, విద్యార్థులు..



మంచిప్పలో నృత్యం చేస్తున్న విద్యార్థులు



ఆకుల కొండూర్ గ్రామంలో..

నష్టపరిహారం ఇప్పించండి



ఎమ్మెల్యేను కలిసిన కొండూర్ గ్రామ రైతులు



కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ సతీష్

సిరికొండ: రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన తమకు నష్ట పరిహారం అందించాలని మండలంలోని కొండూర్ గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే, రైతులకు నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలని ఆర్డీవోను ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం రైతులు జిల్లా కేంద్రంలో ఆర్డీవోను వచ్చి కలిశారు. వారం రోజుల్లో నష్ట పరిహారం వచ్చేలా చూస్తానని తెలిపారు. పాకాల, సిరికొండ, వివిధ గ్రామాల్లో జగదాంబ దేవి ఆలయ పూజారులు ఎమ్మెల్యేను కలిశారు. మండలంలోని రావుట్ల, న్యావనంది గ్రామాల మధ్యన గల రోడ్డును బాగు చేయించాలని రావుట్ల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి విన్నవించారు. పనులు త్వరగా పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎర్రన్న, రమేష్, గంగదాసు, లింగం, గంగారెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

సిరికొండ మండలంలోని మైలారం బీఆర్‌ఎస్ ఎంపీటీసీ గాండ్ల సతీష్, బీఆర్‌ఎస్ నాయకుడు రాజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి వారికి పార్టీ కండువా వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. బాకారం రవి, భాస్కర్‌రెడ్డి, ఎర్రన్న, రమేష్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న బీఎల్టీయూ నేతలు, కార్మికులు

నిజామాబాద్‌నాగారం: మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఫిబ్రవరిలో ఆందోళన ఉధృతం చేస్తామని బీఎల్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ పేర్కొన్నారు. నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(బీఎల్టీయూ)ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. మున్సిపల్ వాహనాలకు టెండర్ ప్రక్రియ ద్వారా పెట్రోల్ బంక్‌లను ఎంపిక చేయాలన్నారు. డీజిల్, వాహనాల రిపేర్లపై విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారి నుంచి సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సిద్దిరాములు, మేకల రాజేందర్, రాహుల్, గంగ శంకర్, నవీన్, మోహన్‌గౌడ్, హరీష్, యాదయ్య, సహదేవ్, మురళి, రిజ్వాన్ వసంత్, శ్రీశైలం, రిజ్వాన్ పాల్గొన్నారు.

'నమో యువ మద్దత్ సమ్మేళనం'ను జయప్రదం చేయాలి



సుభాష్‌నగర్: జనవరి 25న జరగబోయే నమో యువ మద్దత్ సమ్మేళన కార్యక్రమంలో ప్రతిఒక్క బీజేవైఎం కార్యకర్త భాగస్వాములై విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా కార్యక్రమ కన్వీనర్ ఎర్రం సుధీర్ సూచించారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిజామాబాద్, కామారెడ్డి బీజేవైఎం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సుధీర్ మాట్లాడుతూ.. నమో యువ మద్దత్ సమ్మేళన కార్యక్రమం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు చొప్పున స్టాళ్లను ఏర్పాటుచేస్తామని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత బీజేవైఎం కార్యకర్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. నాయకులు సందగిరి రాజశేఖర్‌రెడ్డి, చైతన్య గౌడ్, యువమోర్చా కన్వీనర్లు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి



సుభాష్‌నగర్: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలో శుక్రవారం ఆర్యవైశ్య పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు సన్మాన కార్యక్రమం, అభినందన సభ నిర్వహించారు. అంతకుముందు ఆర్యవైశ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా గెలుపులో మీ పాత్ర మరువలేనిదన్నారు. కొండా వీరశేఖర్, దేవత చంద్రశేఖర్, కాపర్తి వెంకటేష్, మమత ప్రభాకర్, శ్రీనివాస్, రాజేందర్, సంతోష్, విజయ్, ప్రతాప్, పోచయ్య, విశ్వనాథం, మురళీదార్ ఉన్నారు.

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం



నగరంలో ముగ్గుల పోటీల విజేతలతో మేయర్



సిరికొండలో..

నిజామాబాద్‌నాగారం: పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని, నేటి యువతకి వాటిని తెలియజేయాలని మేయర్ నీతూకిరణ్ పేర్కొన్నారు. నగరంలోని ఎస్‌ఎఫ్‌ఎస్ హైస్కూల్‌లో శుక్రవారం నిజామాబాద్ డిస్ట్రిక్ డాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి మేయర్ విశిష్ఠ అతిథిగా హాజరై మాట్లాడారు. అసోసియేషన్ ప్రతినిధులు తోగటి ఆనంద్‌బాబు, చంద్రకళ, స్కూల్ యాజమాన్యం జాయిస్ థామస్, బ్రదర్ థామస్ పాల్గొన్నారు,

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని కాశీవిశ్వనాథ ఆలయం ఆవరణలో శుక్రవారం తిరుమల ఏజెన్సీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఏజెన్సీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. సంపత్‌మార్, లక్ష్మన్, సునీల్ ఉన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో రంగోళి పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందచేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ హరీష్, డైరెక్టర్ స్వాతిగణేష్, ప్రిన్సిపాల్ అశోక్ పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి: నగరంలో శుక్రవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. సరళ, ఆనంద్, రమేష్ బాబు,నూర్జహాన్, అనిత, నరేష్, గంగమ్మ, సరూప, విమలమ్మ, దేవి, నవనీత, రాజక్క, గౌతమి ఉన్నారు.



డిచ్‌పల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు..



ప్రథమ బహుమతి సాధించిన ముగ్గు

ఆధ్యాత్మికం

అయోధ్య అక్షింతల ఊరేగింపు



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో శుక్రవారం సీతారామ లక్ష్మణ, హనుమాన్ నూతన ఉత్సవ విగ్రహాలతో పాటు అయోధ్య శ్రీరామ అక్షింతలను వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందుగా శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర ఆలయంలో ఉత్సవ విగ్రహాలకు, అయోధ్య అక్షింతలకు పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త బ్రహ్మానందం, సభ్యులు నాగార్జున, నాయుడు ఆంజనేయులు, రవిబాబు, సురేష్, శివ పాల్గొన్నారు.

చక్రం గుడిలో తిరుప్పావై ప్రవచనాలు



నిజామాబాద్ సిటీ: నగరంలో ని బ్రహ్మపురి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం, చక్రం గుడిలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గోదాదేవి తిరుప్పావై పాశురాల ప్రవచనాలు నిర్వహించారు. ఈ నెలా 27వరకు జరగనున్న ప్రవచనాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ప్రధాన అర్చకులు కందాలై హయగ్రీవాచార్యులు తెలియజేశారు.

నియామకం



నిజామాబాద్‌రూరల్: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా నిజామాబాద్‌కు చెందిన వి.సత్యప్రకాష్ నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం నగరంలో సత్యప్రకాష్‌కు నియామకపత్రం అందజేశారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	90	దోసకాయ	25	50
దొండకాయ	45	60	ఆలుగడ్డ	18	30
బీర్నిసుకాయ	30	70	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	80	గోబిపువ్వు	40	60
వంకాయ	60	90	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,700	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	58,738		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గుంటురుకారం -10.25.1.30. 4.30.7.30.10.30
స్క్రీన్-2	హనుమాన్(తెలుగు) 10.20.01.20. 07.30 మేరి క్రిస్మస్ (హిందీ) 04.30
స్క్రీన్-3	సైంధవ్-10.30.1.35. 4.30.7.30.10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గుంటూరుకారం-9.20.12.40. 4.00.7.20.10.40
స్క్రీన్-2	సైంధవ్-10.20.1.20.4.20. 7.20. 10.20
స్క్రీన్-3	గుంటురుకారం-8.40.12.00. 12.20 మేరీక్రిస్మస్(తెలుగు)-3.20.10.00 సలార్(తెలుగు)-6.25
స్క్రీన్-4	హనుమాన్-9.00.12.20. 3.40.7.00.10.20
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	గుంటూరు కారం(తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	సైంధవ్(తెలుగు)

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్):మండలంలోని ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థినులు రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పోటీలకు ఎంపికైన ప్రణీత, స్వప్న, మేఘనను అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి, పీఈటీ జోత్స్న ఉన్నారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం




నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎల్లమ్మగుట్ట ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులను సత్య గ్రూప్ ఆఫ్ చైర్మన్ చిలివేరి సురేష్‌బాబు సన్మానించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. డైరెక్టర్ మురళీకృష్ణ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళి

నిజామాబాద్‌నాగారం: ప్రముఖ రచయిత అలిశెట్టి ప్రభాకర్‌కు తెలంగాణ రచయితల వేదిక ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం ప్రభాకర్ జయంతి సందర్భంగా తెరవే ప్రతినిధులు నగరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, సేవలను కొనియాడారు. ప్రేమ్‌లాల్, శేఖర్, గణేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు భగవద్గీతల అందజేత



సుభాష్‌నగర్: నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్‌కు శుక్రవారం మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మంచాల జ్ఞానేందర్ భగవద్గీతలను అందజేశారు. ఎమ్మెల్యే ధన్‌పాల్‌సూర్యనారాయణ ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



నిజామాబాద్ సిటీ: ఎస్సెస్సీ, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన బ్రాహ్మణ విద్యార్థులకు శుక్రవారం నగరంలోని గీతా భవన్‌లో బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద రాంమందిర్ పీఠాధిపతి రామచంద్రస్వామిజీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, బ్రాహ్మణ విద్యార్థినీవిద్యార్థులకు ఆశీస్సులు అందజేసి, సత్కరించి, ప్రతిభా పురస్కారాలు అందజేశారు. సంఘం ఇందూరు అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్, రొట్టె సురేష్ శర్మ, పుల్కల్ రమేష్, ఉదయ్ బోధన్కర్, రాజ్‌కాంత్ రావు, కులకర్ణి శ్రీనాథ్, లక్ష్మి నారాయణ భరద్వాజ్, ప్రకాష్ కులకర్ణి, గోవింద్‌రావు దేశ్‌ముఖ్, కోస్లే చంద్రశేఖర్, లక్ష్మణ్, వై రాగర్ శంకరావు పాల్గొన్నారు.